క్లుప్తంగా

కార్పొరేషన్ చైర్మన్‌కు సన్మానం



కల్వకుర్తి: పట్టణంలో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాతను బుధవారం ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ ఆధ్వర్యంలో సన్మానించారు. పేద ఆర్యవైశ్యులకు కార్పొరేషన్ సహకారం అందించాలని కోరారు. కార్యక్రమంలో కల్మిచర్ల రమేష్, శ్రీధర్, మహిళా సంఘం జిల్లా నాయకురాలు శ్రవంతి, సాయిరాజు, రాఘవేందర్, గోవిందుశ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

ఉమామహేశ్వర దేవస్థానం ధర్మకర్తకు..

దోమలపెంట: శ్రీశైలానికి ఉత్తర ద్వారమైన ఉమామహేశ్వర దేవస్థానం ధర్మకర్తగా నియమితులైన సంబు శోభతో పాటు భర్త సంబు వెంకటరమణను బుధవారం స్థానిక శివాలయంలో సన్మానించారు.

డైరెక్టర్లకు..

మన్ననూర్: ప్రభుత్వం నియమించిన పాలక మండలిలో డైరెక్టర్లుగా నియమితులైన వారికి గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎంఏ రహీం మాట్లాడుతూ గ్రామానికి చెందిన నంది హన్మంత్‌రెడ్డిని అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీలో డైరెక్టర్‌గా, సంబు శోభ వెంకటరమణను ఉమామహేశ్వర ఆలయం పాలక మండలి డైరెక్టర్‌గా స్థానం కల్పించడంపై సంతోషం వ్యక్తం చేశారు.

ఆర్థికసాయం అందజేత



కల్వకుర్తిరూరల్: మండలంలోని మార్చాల గ్రామానికి చెందిన లక్ష్మమ్మ ఇటీవల మృతిచెందింది. బుధవారం కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.7వేలు ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో నిజాముద్దీన్, సుధాకర్‌రెడ్డి, రామాంజన్, శేషిరెడ్డి, భాస్కర్, జంగయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్యానికి ప్రాధాన్యం



తాడూరు: పారిశుద్ధ్యానికి ప్రాధాన్యం ఇస్తున్నామని ఎంపీఓ బ్రహ్మచారి పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలో పంచాయతీ కార్మికులతో కలిసి పరిసరాలను శుభ్రం చేశారు. అదేవిధంగా బలాన్‌పల్లిలో నిర్వహించిన గ్రామసభలో పాల్గొని పంచాయతీ కార్మికులను సన్మానించారు. వాటర్ ట్యాంక్‌లను, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. కార్యదర్శులు ఆయా గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.

జోరు వాన

నాగర్‌కర్నూల్‌రూరల్: జిల్లాలోని పలు ప్రాంతాలలో బుధవారం మధ్యాహ్నం జోరు వాన కురిసింది. అరగంట సమయం వాన దంచికొట్టింది. దీంతో రోడ్లు జలమయంగా మారాయి. రైతులు వేరుశనగ పంట సాగు చేసుకునేందుకు సిద్ధం అవుతున్నారు.

అంగన్‌వాడీ ఆయా మృతి

నాగర్‌కర్నూల్(బిజినేపల్లి): తిమ్మాజిపేట మండలంలోని ఆవంచ గ్రామానికి చెందిన మూడో అంగన్‌వాడీ ఆయా ఖాజాబీ(55) బుధవారం అనారోగ్యంతో మృతి చెందింది. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ బాలమణి బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.10వేలు ఆర్థికసాయం అందించారు.

రెండు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

బల్మూర్: మండలంలోని గోదల్–కొండారెడ్డిపల్లి గ్రామాల మధ్య అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను బుధవారం పట్టుకున్నట్లు ఎస్‌ఐ గురుస్వామి తెలిపారు. డిండిచింతపల్లి గ్రామానికి చెందిన కేతెపల్లి భాస్కర్, అచ్చంపేటకు చెందిన మల్లేష్ ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారు. సమాచారం మేరకు హెడ్‌కానిస్టేబుల్ చాంద్‌పాషా, కానిస్టేబుల్ శంకర్‌నాయక్‌లు ట్రాక్టర్లను పట్టుకొని స్టేషన్‌కు తరలించారు. ట్రాక్టర్లను సీజ్ చేసి డ్రైవర్లపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

పాన్‌గల్: వీపనగండ్ల మండల కేంద్రంలో వచ్చే నెల 9, 10వ తేదీల్లో జరిగే జిల్లా మహాసభలను జయప్రదం చేసేందుకు ప్రతి కార్యకర్త, నాయకుడు ఐకమత్యంతో పనిచేయాలని సీపీఎం మండల కార్యదర్శి బాల్యానాయక్ అన్నారు. బుధవారం మండలంలోని రేమద్దులలో మండల కమిటీ సమావేశం నిర్వహించారు.



ఉప్పునుంతల కేదారేశ్వరాలయంలో..



కోడేరులో



కొల్లాపూర్‌లో వరిదేల శమీవృక్షం వద్ద



కల్వకుర్తి మండలం ఇందిరానగర్‌లో అన్నదానం చేస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డినారాయణరెడ్డి



బిజినేపల్లి మండలం పాలెంలో..

సరస్వతి దేవిగా అమ్మవారు

సాక్షి, నెట్‌వర్క్: జిల్లా వ్యాప్తంగా దేవీశరన్నవ రాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. మండపాలలో కొలువుదీరిన అమ్మవారు వివిధ రూపాల్లో దర్శనమిచ్చారు. సరస్వతి, గాయత్రిదేవి, మహాదేవిగా అలంకరించారు. అమ్మవారికి అభిషేకాలు, కుంకుమార్చన, గాయత్రి అష్టోత్తరాలు నిర్వహించారు. అచ్చంపేటలో చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. తాడూరుతో పాటు గోవిందాయిపల్లి, బలాన్‌పల్లి, పాపగల్‌లో బోనాలను సమర్పించారు. కల్వకుర్తి మండలం ఇందిరానగర్‌లో అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రారంభించారు.



పెద్దకొత్తపల్లిలో పూజలు నిర్వహిస్తున్న మహిళలు



తాడూరులో..



చారకొండలో..



కొల్లాపూర్ మండలం సింగోటంలో..



లింగాల మండలం పాతబజారులో..



మన్ననూర్‌లోని వేణుగోపాలస్వామి ఆలయంలో



వెల్దండ మండలం పెద్దాపూర్‌లో..

ఉత్సాహంగా క్రీడా పోటీలు



అచ్చంపేటలో విజయం సాధించిన నాగర్‌కర్నూల్ జట్టు

అచ్చంపేట: పట్టణంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ (టీసీఏ) ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు రసవత్తరంగా కొనసాగుతున్నాయి. బుధవారం అచ్చంపేట వర్సెస్ నాగర్‌కర్నూల్ జట్ల మధ్య జరిగిన పోరులో నాగర్‌కర్నూలు జట్టు 14 పరుగుల తేడాతో విజయం సాధించింది. మొదట బ్యాటింగ్ చేసిన నాగర్‌కర్నూలు జట్టు 257 పరుగులు చేయగా అచ్చంపేట జట్టు 243 పరుగులకు ఆల్ అవుట్ అయింది. నాగర్‌కర్నూలు జట్టు క్రీడాకారుడు నిరంజన్ 144 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు. ఎంఎస్ గౌడు, సోహేల్‌లు పాల్గొన్నారు.

క్రీడలతో ఉజ్వల భవిష్యత్

వెల్దండ: క్రీడలతో ఉజ్వల భవిష్యత్ ఉంటుందని సింగిల్‌విండో డైరెక్టర్ శేఖర్‌ముదిరాజ్ అన్నారు. బుధవారం మండలంలోని కుప్పగండ్లలో మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. దసరా పండుగ సందర్భంగా క్రికెట్ పోటీలు ఏర్పాటుచేయడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో వెంకట్‌రెడ్డి, శేఖర్, అశోక్, రమేష్, యువకులు తదితరులు ఉన్నారు.



చారకొండ మండలం జూపల్లిలో..

వాలీబాల్ పోటీలు ప్రారంభం

చారకొండ: మండలంలోని జూపల్లిలో మండల స్థాయి వాలీబాల్ పోటీలను బుధవారం వెల్దండ సింగిల్ విండో చైర్మన్ భాస్కర్ రావు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో గెలుపోటములు సహజమన్నారు. క్రీడల్లో నైపుణ్యతను చాటాలని, స్నేహపూర్వకంగా క్రీడల్లో పాల్గొనాలని సూచించారు. వంగూరు, చారకొండ, వెల్దండ మండలాల క్రీడాకారులు హాజరయ్యారు. వాలీబాల్ అసోసియేట్ నిర్వాహకులు పరంజ్యోతి, ఇర్ఫాన్, ఇమ్రాన్, నరేష్, వెంకటేష్, నాయకులు రాములు యాదవ్, సాయి, సిరాజ్ పాల్గొన్నారు.

ఆయిల్‌పాం సాగుపై అవగాహన

కోడేరు: మండలంలోని జనుంపల్లి రైతు వేదికలో ఆయిల్‌పాం సాగుపై బుధవారం ఉద్యానవన శాస్త్రవేత్త ఆదిశంకర్, డివిజన్ అధికారి లక్ష్మణ్ రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒకసారి సాగు చేస్తే నాలుగేళ్ల నుంచి 30 ఏళ్ల వరకు రైతులకు స్థిరమైన ఆదాయం వస్తుందన్నారు. చీడపీడల బెడద తక్కువగా ఉంటుందని, అకాల వర్షాలు, వడగండ్లు పడినా ఎలాంటి ప్రభావం ఉండదన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధర ప్రకారం కొనుగోలు చేస్తుందన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో ఇప్పటివరకు 1450 మంది రైతులకు గాను 6573 ఎకరాలు పంటలు సాగుచేశారని వివరించారు. కార్యక్రమంలో రాకేష్, అజయ్, చంద్రశేఖర్, గోవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్త ఆదిశంకర్

అవకతవకలపై విచారణ చేపట్టాలని ధర్నా

నాగర్‌కర్నూల్‌రూరల్: మున్సిపాలిటిలో జరిగిన రూ.కోటి అవినీతిపై సమగ్ర విచారణ చేపట్టాలని కోరుతూ సీపీఎం ఆధ్వర్యంలో బుధవారం స్థానిక అంబేడ్కర్ చౌరస్తాలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందికొండ గీత మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ మున్సిపాలిటి అవినీతికి అడ్డాగా మారిందని ఆరోపించారు. గతంలో డీజిల్, ప్రస్తుతం వేతనాల అక్రమాలపై అధికారుల హస్తం ఉన్నట్లు ఆరోపణలు వస్తున్నట్లు పేర్కొన్నారు. మున్సిపాలిటీలో 180 మంది సిబ్బందికి వేతనాలు తక్కువలు, ఎక్కువలుగా చెల్లించి శ్రమదోపిడీకి పాల్పడటం దారుణమన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆర్ శ్రీనివాసులు, నాయకులు అశోక్, పాదిల రామయ్య, యాదయ్య, అంతిటి కాశన్న, సురేష్, మధు, సత్యనారాయణ, సుభాష్, శివశంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ధర్నా నిర్వహిస్తున్న నాయకులు

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

బల్మూర్: మండలంలోని అచ్చంపేట–బల్మూర్ ప్రధాన రహదారిలోని మైలారం స్టేజి వద్ద బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికుల వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన అన్వర్, అభిలాష్‌లు బైక్‌పై అచ్చంపేటకు వెళ్తుండగా ఎదురుగా వస్తున్న బస్సును తప్పించబోయి అదుపుతప్పి బోల్తా పడ్డారు. ఈ ప్రమాదంలో బైక్‌పై ఉన్న యువకులకు తీవ్రగాయాలయ్యాయి. అచ్చంపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు.

కలెక్టర్‌కు వినతి



నాగర్‌కర్నూల్‌రూరల్: ఎస్సీ వర్గీకరణ అమలు చేసేంతవరకు నియామకాలు ఆపాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ నాయకులు బుధవారం కలెక్టర్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టర్ బాదావత్ సంతోష్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా కన్వీనర్ దశరథం, ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు గూట విజయ్ మాట్లాడుతూ కోర్టు తీర్పు ప్రకారం ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలన్నారు. కాశీం, యాదగిరి, బుక్కపురం మహేష్, బాల్‌సాయిలు, కిరన్, కురుమయ్య, కుమార్ పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారం



మన్ననూర్: అమ్రాబాద్ మండలం మాచారంలో కొన్ని రోజులుగా తాగునీటి సమస్య ఏర్పడింది. ఈ విషయాన్ని డీసీసీ కార్యదర్శి, గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే స్పందించి రెండు సింగిల్ ఫేజ్ మోటార్లను మంజూరు చేయించారు. ఎంపీడీఓ కార్యాలయం సిబ్బంది సహకారంతో రెండు బోర్లకు మోటార్లను బిగించారు. తాగునీటి సమస్య పరిష్కరించిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా 150 కుటుంబాలకు రూ.500కే సిలిండర్ పథకానికి సంబంధించిన ప్రొసీడింగ్ పత్రాలను అందజేశారు. కార్యదర్శి ముత్యం, నాయకులు జగన్, బాలకిష్టయ్య, మల్లయ్య, సైదులు, రాములు, రామాంజనేయులు, సురేష్, శ్రీనివాసులు, రమేష్ మహిళలు పాల్గొన్నారు.

నియామక పత్రాలు అందుకున్న అభ్యర్థులు



పెద్దకొత్తపల్లి: ఇటీవల డీఎస్సీ ఫలితాల్లో ప్రతిభ కనబర్చి ఉపాధ్యాయులుగా ఎంపికైన అభ్యర్థులకు బుధవారం ఎల్‌బీ స్టేడియంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నియామకపత్రాలు అందజేశారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో సోషల్ స్టడీస్‌లో మూడో ర్యాంకు పొందిన ఏ మనోజ్‌కుమార్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభినందించి నియామక పత్రాన్ని అందజేశారు. జిల్లాలో వివిధ క్యాటగిరీలలో 210 మంది ఉపాధ్యాయ అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేసినట్లు డీఈఓ గోవిందరాజులు తెలిపారు.

బీసీలకు రిజర్వేషన్లు పెంచాలి

నాగర్‌కర్నూల్‌రూరల్: బీసీలకు రిజర్వేషన్లు పెంచాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పెద్దయ్యయాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక బీసీ సంక్షేమ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 6 శాతం లేని అగ్రవర్ణ పేదలకు ఏడబ్ల్యూఎస్ పేరుతో 10 శాతం రిజర్వేషన్లు కల్పించి, 60 శాతంగా ఉన్న బీసీ, ఎస్టీ, ఎస్సీలను ప్రభుత్వం మోసం చేస్తుందని ఆరోపించారు. రిజర్వేషన్లపై అఖిలపక్ష కమిటీ వేసి అందరి అభిప్రాయాలు సేకరించాలని కోరారు. న్యాయం చేయకపోతే ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహిస్తారని హెచ్చరించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు కాళ్ల నిరంజన్, కుంభం మల్లేష్‌గౌడ్, మేష లక్ష్మయ్య, వీరయ్య, కొట్ర శ్రీనివాసులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పెద్దయ్యయాదవ్

ఘనంగా బతుకమ్మ సంబరాలు



సంబరాలలో పాల్గొన్న అదనపు కలెక్టర్ సీతారామారావు, ఏఓ, మహిళలు



కల్వకుర్తి కోర్టు ఆవరణలో బతుకమ్మలతో జడ్జిలు శ్రీదేవి, కావ్యలు

నాగర్‌కర్నూల్‌రూరల్: పట్టణంలోని శిశుసంక్షేమ శాఖ, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. జిల్లా అదనపు కలెక్టర్ సీతారామారావు హాజరై బతుకమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు. కార్యక్రమంలో శిశుసంక్షేమ అధికారి రాజేశ్వరి, ఏఓ చంద్రశేకర్, జిల్లా వైద్యాధికారి స్వరాజ్యలక్ష్మి, సబ్ కలెక్టర్ అరుణారెడ్డి, సీడీపీఓ వెంకటరమణమ్మ, దమయంతి, లక్ష్మి, భాగ్యమ్మ, సంగీత, డాక్టర్ జీవీరమేష్ తదితరులు పాల్గొన్నారు.

కల్వకుర్తిలో హాజరైన జడ్జిలు

కల్వకుర్తి టౌన్: పూలనే పూజించే ఏకైక పండుగ బతుకమ్మ అని కల్వకుర్తి సీనియర్ సివిల్ కోర్టు జడ్జి శ్రీదేవి అన్నారు. దసరా పండుగ పురస్కరించుకొని బుధవారం పట్టణంలోని సీనియర్ సివిల్ కోర్టు ఆవరణలో బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. జడ్జీలు శ్రీదేవి, కావ్యలు, కోర్టు మహిళా సిబ్బందితో కలిసి బతుకమ్మలను పేర్చి ఆడిపాడారు. బతుకమ్మలతో పాటుగా కోలాటాలు వేశారు. అనంతరం నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటరమణ, న్యాయవాదులు భాస్కర్‌రెడ్డి, ప్రశాంత్, శ్రీను, నాగరాజు, మల్లేష్, శ్రీకాంత్, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

నేడు మండల స్థాయి బతుకమ్మ పోటీలు

లింగాల: మండలంలోని అంబట్‌పల్లిలో గురువారం సాయంత్రం 5 గంటల నుంచి మండల స్థాయి బతుకమ్మ సంబరాల పోటీలను నిర్వహిస్తున్నట్లు ఆర్గనైజర్లు శివారెడ్డి, ఉపేందర్, భరత్, నిరంజన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి బహుమతి రూ.5,016, రెండో బహుమతి రూ.3,016, మూడో బహుమతి రూ.1,516లను అందజేస్తామని పేర్కొన్నారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పాల్గొంటారని తెలిపారు.

కాన్షీరాం ఆశయాలు కొనసాగిద్దాం



కొల్లాపూర్‌లో నివాళులర్పిస్తున్న నాయకులు



కల్వకుర్తిలో నివాళులర్పిస్తున్న బీఎస్పీ నాయకులు

నాగర్‌కర్నూల్‌రూరల్: జిల్లా కేంద్రంలోని దేవకి ఫంక్షన్ హాల్‌లో బుధవారం కాన్షీరాం వర్ధంతి సభను నిర్వహించారు. అంతకుముందు అంబేడ్కర్ కూడలిలో బీఎస్పీ నాయకులు కాన్షీరాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాంచందర్, పృధ్వీరాజు, కల్యాణ్, నాగేష్, మల్లయ్య, కృపానందం, కురుమయ్య తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీ నాయకుల నివాళి

కొల్లాపూర్: పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తాలో బుధవారం బీఎస్పీ వ్యవస్థాపకుడు కాన్షీరాం 18వ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా కాన్షీరాం చిత్రపటానికి బీఎస్పీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. బహుజన రాజ్య స్థాపన కోసం తుదిశ్వాస విడిచేవరకు పోరాడిన మహనీయుడు కాన్షీరాం అని వక్తలు కొనియాడారు. యూపీలో రాజ్యాధికారం చేపట్టి ఎంతోమంది పేదల బతుకుల్లో వెలుగులు నింపారని గుర్తుచేశారు. కార్యక్రమంలో నాయకులు బొల్లి కురుమయ్య, అంజి, బాలకృష్ణ, కర్ణాకర్, విష్ణు, లక్ష్మణ్, ప్రశాంత్, దానయ్య, మధు, నాగేశు, శ్యామ్ తదితరులున్నారు.

కల్వకుర్తిలో..

కల్వకుర్తిరూరల్: బహుజన సమాజ్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు కాన్షీరాం ఆశయాలను కొనసాగిద్దామని బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆంజనేయులు కోరారు. బుధవారం మండలంలోని తాండ్రలో కాన్షీరాం వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా కాన్షీరాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మల్లేష్, పర్వతాలు, చంటి, మల్లేష్, దిలీప్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.